# కాంగ్రెస్ వస్తే అభివృద్ధి వెనక్కి

- అధికారం ఇస్తే మళ్లీ అరవై ఏండ్లు వెనక్కి
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- ప్రచారంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


జిన్నారం, నవంబర్ 20 : కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం విధ్వంసం అవుతుందని, పదకొండుసార్లు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచి అంధకారంగా మార్చారని బీఆర్ఎస్ అభ్యర్థి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిన్నారం మండలంలోని జంగంపేట, పెద్దమ్మగూడెం, జిన్నారం, నర్రెగూడెం, ఊట్ల, సోలక్‌పల్లి, రాళ్లకత్వ, శివనగర్, ఇమామ్‌నగర్, మంగంపేట గ్రామాల్లో ఎమ్మెల్యే రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు మంగళహారతులు, డప్పు చప్పుళ్లు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు. జరుగబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందాలని మహిళలు వీర తిలకం దిద్దారు. గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ తొమ్మిద సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర బతుకు చిత్రాన్ని మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఆరవై ఏండ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఆరు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రిని మార్చే సంస్కృతి ఉన్న కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే మళ్లీ అరవై ఏండ్లు వెనకబాటుకు గురవుతామన్నారు. ఓటు వేసే ముందు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ గంగురమేశ్, పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్, సర్పంచ్‌లు వెంకటయ్య, లావణ్యశ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్‌చారి, ఆంజనేయులు, జనార్దన్, చెట్టి శివరాజ్, చిట్ల సత్యనారాయణ, ప్రశాంతినరేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి పెద్దపీట..**

రామచంద్రాపురం, నవంబర్ 20 : అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్‌లోని మ్యాక్‌సొసైటీలో బీజేపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నవంబర్30న జరిగే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మె ల్యే కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు పాపయ్యయాదవ్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, యాదగిరియాదవ్, ఐలేశ్, రాఘవేందర్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.



రామచంద్రాపురం : బీఆర్ఎస్‌లోకి చేరిన యువకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ భూపాల్‌రెడ్డి



గుమ్మడిదల : విక్రమ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వీరారెడ్డిపల్లికి చెందిన కొత్తగా యువకులు



పటాన్‌చెరు : చిట్కుల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు




అమీన్‌పూర్ : కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



రామచంద్రాపురం : భారతీనగర్ ఓల్డ్ ఎంఐజీలో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి



రామచంద్రాపురం : ఆర్సీపురం ఆర్ఆర్‌నగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్



గుమ్మడిదల : ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని ఓటరును కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి

అమీన్‌పూర్, నవంబర్ 20: పోలింగ్ కేంద్రా ల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు ఉండాలని ఎన్నికల పరిశీలన అధికారి అడిషనల్ డీజీపీ దయాల్ గంగ్వార్ పేర్కొన్నారు. సోమవారం అమీన్‌పూర్ పట్టణంలోని బీరంగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్నసదుపాయాలు, భద్రత చర్యలు భాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.

## భోజ్ పురి సెలబ్రిటీలకు స్వాగతం పలికిన నాయకులు

బొల్లారం, నవంబర్ 20: పటాన్‌చెరు నియోజకవర్గంలో ఛట్ పూజ సందర్భంగా భోజ్‌పురి సినీస్టార్ కేసరిలాల్ యాదవ్, సింగర్ అక్షరసింగ్ సోమవారం హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్ బీఆర్ఎస్ యువత నాయకులు ప్రవీణ్‌రెడ్డి శ్రేణులతో విమానాశ్రయంలో కలిసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో యువత నాయకులు గూడెం సంతోష్‌రెడ్డి, సందీప్, దీననాథ్, దిగంబర్, సంజీవ్, అజాం, సురేశ్ పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం

పటాన్‌చెరు, నవంబర్ 20 : యాదవుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని గోకుల్ నగర్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదవ సంఘాలు ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉనికి కోల్పోతున్న కులవృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. యాదవుల ఆర్థిక ఉన్నతిని కోరి గొర్రె పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రా రంభించారన్నారు. దేశంలో ఎక్కడ ఈ పథకం లేదన్నారు. నియోజకవర్గంలోని యాదవుల సంక్షేమానికి అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్‌యాదవ్, సఫానదేవ్, గడీల శ్రీకాంత్‌గౌడ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, పార్టీ అధ్యక్షులు అఫ్జల్ పాల్గొన్నారు.



యాదవ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## ఉత్తమ సేవలకు విశిష్ట పురస్కారాలు

జిన్నారం, నవంబర్ 20: సామాజిక కార్యక్రమాల్లో సేవలందిస్తున్న నలుగురికి భారత విశిష్ట గౌరవ పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వత పరిషత్ కింగ్ కోటీ బొగ్గులకుంటలో నార్త్ ఢిల్లీ కల్చరర్ అకాడమీ వారు జిన్నారం మండలానికి చెందిన నలుగురికి ఈ విశిష్ట పురస్కారాన్ని సోమవారం అందజేశారు. జిన్నారం గ్రామానికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత ఏర్పుల శ్రీనివాస్, బొల్లారం మున్సిపల్‌కు చెందిన గొల్లగూడ శారద సేవ కార్యక్రమాలు, చౌదరిగూడెం గ్రామానికి చెందిన నలగండ్ల అశోక్ కుమార్ ఉచిత విద్య, సోలక్‌పల్లి గ్రామానికి చెందిన దాసరి అమూల్యరెడ్డి కూచిపూడి నృత్యానికి ఈ అవార్డులు అందుకున్నారు. వీరికి సంస్థ అధ్యక్షుడు బింగి నరేందర్‌గౌడ్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ టీ గౌరిశంకర్, మయూరి సంస్థ అధినేత సురేంద్రనాథ్ చేతుల మీదుగా భారత విశిష్ట గౌరవ పురస్కారాలను అందుకున్నారు. ఈ అవార్డులకు తమపై మరింత బాధ్యతను పెంచాయని అవార్డు గ్రహీతలు తెలిపారు.

## ఓటు హక్కుపై అవగాహన

బొల్లారం, నవంబర్ 20: రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా బొల్లారం మున్సిపాలిటీలో ఎస్వీఈఈపీ అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై గోడపత్రికల ద్వారా చైతన్యం చేస్తున్నారు. పారిశ్రామికవాడలోని ఆటోల బ్యాక్‌సైడ్, ఇంటి గోడలపైన పోస్టర్లను అతికించి అవగాహన కల్పించారు. ఓటర్లు ఈ ఎన్నికల్లో తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్వో శ్రీధర్, మేనేజర్ మల్లికార్జున్, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ సంగారెడ్డి

## బీరంగూడలో కార్తిక వనభోజనాలు

అమీన్‌పూర్, నవంబర్ 20: అమీన్‌పూర్ మున్సిపల్‌లోని బీరంగూడలో ఏర్పాటు చేసిన శెట్టి బలిజ సంఘం కార్తికమాస వనభోజనాల సమ్మేళనంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నర్సింహగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమనీయం.. శివపార్వతుల కల్యాణం

రామచంద్రాపురం, నవంబర్ 20: భెల్‌లో శివపార్వతుల కల్యాణ మహోత్సవం సోమవారం రాత్రి కనులపండువగా జరిగింది. భెల్ జడ్పీహెచ్ఎస్ మైదానంలో భెల్ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణం కోసం ఆగోరాలు కూడా వచ్చి స్వామివారికి పూజలు చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణమాచార్యులు నేతృత్వంలో స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. విద్యుత్‌కాంతుల మధ్య దేదీప్యామానంగా స్వామివారి కల్యాణం జరుగడంతో భక్తులు పరవశించిపోయారు. కల్యాణ మహోత్సవంలో ఇండియన్ క్రికెటర్ తిలక్‌వర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్న పూజారులు

## పారిశ్రామికవాడలో కనుల పండువగా ఛట్‌పూజలు

గుమ్మడిదల, నవంబర్ 20 : మండలంలోని బొంతపల్లి పారిశ్రామికవాడలో ఒడిశా, బీహార్ రాష్ట్రాల ప్రజలు ఛట్‌పూజలను సోమవారం నిర్వహించారు. సూర్యోదయం సమయంలో సూర్యుడికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సద్దివిజయభాస్కర్ రెడ్డి, వినోద్‌గౌడ్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.